**ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను**

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బ్స్, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం, జనవరి 10, 2026 పేజీలు: 12




# ప్రజాదరణ పరేషాన్..?



- జవాబుదారీ తనం ఎక్కడ
- ప్రజాభిప్రాయం శూన్యం
- బందుకు పిలుపునిచ్చిన మారని వైనం
- సమాచారం ప్రజలకు చేరువలేదు
- ఆ ఫ్యాక్టరీలకు హెచ్చరికలు లేవా
- ఇంత జరిగినా కొనసాగుతున్న పనులు

బిక్కనూర్ జనవరి 9 (ప్రజాజ్యోతి)

భిక్కనూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న కెమికల్ ఫ్యాక్టరీ పనులు సజావుగా ఎలాంటి ఆటంకం లేకుండా జరుపుతున్నారు. ఎందుకో మరి మండల కేంద్రం వ్యాప్తంగా తీర్మానాలు ఇచ్చినా కూడా సమస్యను పరిష్కరించకుండా సమాచారం అందియకుండా పనులు జరుపుతున్నారు. పలువురు ఆయా గ్రామాల పెద్దలు సమక్షంలో శాంతియుతంగా బందు జరిపినా కూడా అధికారుల సాక్షగా వేదికపై ప్రజల అభిప్రాయాన్ని సేకరించిన అధికారులు సైతం జవాబు దారి తనం కనిపించడం లేదు అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**జవాబుదారితనం..!**

ప్రజా ప్రభుత్వంలో ఇటు ప్రభుత్వానికి అటు అధికారులకు మధ్య శాంతియుతంగా బంధు ప్రకటించిన విషయం అందరికీ తెలిసిన విషయమే అయితే ప్రజాభిప్రాయాన్ని సేకరించారు సమాచారాన్ని అందించడం మరిచారు ఎందుకో మరి ప్రజా ప్రభుత్వమని చెప్పుకొని ప్రభుత్వం ఆ ఫ్యాక్టరీ



యాజమాన్యాలకు అనుమతుల కు పరిమితులు ఉండవా ప్రజలు సైతం ఏకాభిప్రాయం మేరకు మాకు ఈ కెమికల్ ఫ్యాక్టరీలు వద్దు మా చుట్టుపక్కల ప్రాంతాలలో

- మిగతా 2లో..

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



2 లో

## చైనా మాంజా వద్దు

- జిల్లా వ్యాప్తంగా చైనా మంజాపై 157 ప్రదేశాలలో ఆకస్మిక తనిఖీలు
- సంక్రాంతి సంబరాల్లో ప్రాణాలతో ఆటలొద్దు.
- జిల్లాలో చైనా మంజాపై సంపూర్ణ నిషేధం.
- భవనాలపై నుంచి గాలిపటాలు ఎగురవేయాలంటే భద్రత తప్పనిసరి.
- జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర

2 లో



## ఏటీఎంలను దోచే అంతర్‌రాష్ట్ర దోపిడీ ముఠా అరెస్ట్

నిజామాబాద్ వన్‌టౌన్ పోలీసుల ఘన విజయం




2 లో

# చైనా మాంజా వద్దు

కామారెడ్డి ప్రతినిధి జనవరి 9. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా పరిధిలో చైనా మంజాను పూర్తిగా నిషేధించినట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ఉల్లంఘిస్తూ చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా లేదా దాని వల్ల ఎవరికైనా ప్రమాదం సంభవించినట్లయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో 157 ప్రదేశాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారయ్యే చైనా మంజా పర్యావరణానికి తీవ్ర హానిని కలిగించడంతో పాటు ప్రజలు, వాహనదారులు మరియు పక్షులకు ప్రాణాపాయం కలిగించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.గతంలో చైనా మంజాతో గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, కొన్ని సందర్భాల్లో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడా తీవ్రంగా గాయపడిన ఘటనలు నమోదయ్యాయని తెలిపారు. ఈ కారణాల దృష్ట్యానే చైనా మంజాపై సంపూర్ణ నిషేధం విధించబడిందని ఎస్పీ స్పష్టం చేశారు.చైనా మంజా విక్రయాలు మరియు వినియోగంపై పర్యావరణ పరిరక్షణ చట్టం -- 1986 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఎక్కడా చైనా మంజా విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ప్రజలు చైనా మంజాను ఉపయోగించకుండా, ఎవరికీ హాని కలగని సాధారణ దారాలతోనే గాలిపటాలు ఎగురవేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. గాలిపటాలు ఎగురవేసే వారు తప్పనిసరిగా కరెంట్ స్థంభాలకు దూరంగా, మైదానాలు వంటి సురక్షత ప్రదేశాల్లోనే గాలిపటాలు ఎగురవేయాలని



సూచించారు. అలాగే భవనాలపై నుంచి గాలిపటాలు ఎగురవేసే వారు తగిన భద్రతా చర్యలు పాటిస్తూ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు.

ఎవరైనా చైనా మంజాను నిల్వ ఉంచిన, తయారు చేసిన, విక్రయించిన లేదా విక్రయాలకు ప్రోత్సహించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

చైనా మంజా విక్రయాలు లేదా వినియోగం ఎక్కడైనా గమనించినట్లయితే వెంటనే డయల్ 100 / పోలీస్ కంట్రోల్ రూమ్ -8712686133 కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు, తగిన ప్రోత్సాహకాన్ని కూడా అందిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ఏటీఎంలను దోచే అంతర్‌రాష్ట్ర
# దోపిడీ ముఠా అరెస్ట్

**నిజామాబాద్ రూరల్: జనవరి, 9 (ప్రజా జ్యోతి)**

జిల్లాలో ఇటీవల ఏటీఎంలలో డబ్బులు దొంగిలించిన దొంగలను పట్టుకున్న సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన సిపి సాయి చైతన్య. అనంతరం దొంగతనం వివరాలను వెల్లడించారు.

నిజామాబాద్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 9 -1- 2026 ఏటీఎం లను గ్యాస్ కట్టర్‌తో ధ్వంసం చేసి డబ్బులు దోచే అంతర్‌రాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో క్రైమ్ నెం. 485/2025 (బి ఎన్ ఎస్ సెక్షన్ల కింద) నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తును టౌన్--1 ఇన్‌స్పెక్టర్ బి. రఘుపతి నిర్వహించారు.డిసెంబర్ 31, 2025 అర్ధరాత్రి 2.19 గంటల సమయంలో నిజామాబాద్ పట్టణంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఏటీఎం ను గుర్తు తెలియని వ్యక్తులు గ్యాస్ కట్టర్‌తో ధ్వంసం చేసి దోపిడీకి ప్రయత్నించగా, బ్లూ కోల్ట్ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయ్యింది. సీపీ ఆదేశాలతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి, సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించారు.జనవరి 8, 2026న నిఖిల్‌సాయి ఎక్స్‌రోడ్ వద్ద వాహనాల తనిఖీ సందర్భంగా బొలెరో వాహనంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా, అంతర్‌రాష్ట్ర ఏటీఎం దోపిడీ ముఠాగా తేలింది. హర్యానా, హైదరాబాద్‌కు చెందిన నిందితులు గతంలో తెలంగాణ, మధ్యప్రదేశ్ ప్రాంతాల్లో ఏటీఎం దోపిడీలకు పాల్పడినట్టు




విచారణలో వెల్లడైంది.నిందితులు గ్యాస్ కట్టర్, ఆక్సిజన్ సిలిండర్, ఎల్పిజి సిలిండర్, స్ప్రే బాటిళ్లు, రాడ్లతో ఏటీఎం ధ్వంసం చేసి దోచే విధానాన్ని అనుసరిస్తున్నారని పోలీసులు తెలిపారు. నిజామాబాద్, డిచ్‌పల్లి, ఆర్మూర్ ప్రాంతాల్లో ఏటీఎం దాడి ప్రయత్నాలు చేసినట్టు అంగీకరించారు.వారి వద్ద నుంచి రెండు వాహనాలు (బొలెరో, బలెనో), గ్యాస్ కట్టర్, ఆక్సిజన్ సిలిండర్, ఎల్పిజి సిలిండర్, గ్లౌజులు, స్ప్రే బాటిల్, ఇనుప రాడ్, మాస్టర్ కీ, కటింగ్ ప్లేయర్ తదితర నేర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు.

# కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి జనవరి 09. (ప్రజాజ్యోతి)**

దోమకొండ మండలం సీతారాంపల్లి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం సందర్శించారు.

ఈ సందర్భంగా విద్యార్థినులు జిల్లా కలెక్టర్‌ను బొకే అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు.విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యాలయంలో అన్ని మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు సరిగా ఉన్నాయా, భోజనం నాణ్యత ఎలా ఉందని, టాయిలెట్లు అందుబాటులో ఉన్నాయా, వాటిలో రన్నింగ్ వాటర్ వస్తున్నదా, త్రాగునీటి సమస్య ఏమైనా ఉందా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మొక్కలు నాటి కేజీబీవీ ఆవరణలో నిర్మిస్తున్న పెండింగ్‌లో ఉన్న సంపు నిర్మాణ పనులను పరిశీలించి ఆరా తీశారు.సంపు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం స్టోరేజ్ ని పరిశీలించి సరకుల నిల్వలను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.రిజిస్టర్ లను పరిశీలించి రిజిస్టర్ లో ఉన్న నిల్వలను స్టోరేజీలో ఉన్న నిల్వల వివరాలను ఆరా తీసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు.ఈ సందర్భనలో ప్రిన్సిపల్ మంగమ్మ , ఎమ్మార్వో విజయ్ కుమార్, ప్రత్యేక అధికారి జ్యోతి, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, సర్పంచ్ భానుశ్రీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆదరణ పరేషాన్..?

**(మొదటిపేజీ తరువాయి)**



నెలకొల్పవద్దు అని మొరపెట్టుకున్నా కూడా ప్రజల అభిమతం దెబ్బతీసే విధంగా ప్రభుత్వం కూడా ప్రశ్నిస్తుందా.. లేక ప్రజలకు సహకరిస్తుందా ఎటు తేల్చుకోలేని పరిస్థితిలో మండల ప్రజలు ఆ ఫ్యాక్టరీల వలన అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని అధికారులకు విన్నవించినా కూడా ప్రభుత్వం స్పందించక రసాయన ఫ్యాక్టరీ యాజమాన్యానికి అనుమతులు ఏ విధంగా ఇస్తున్నారు. ఎందుకు ఇచ్చారు అదేవిధంగా పనులు మాత్రం నిలుపుదల లేకుండా సజావుగా కొనసాగుతూనే ఉన్నాయి కారణం ఎందుకో ప్రజాభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఫ్యాక్టరీ యాజమాన్యాలకు పరిమితులు నిలుపుదల చేయాలని ప్రజా ప్రభుత్వాన్ని కోరుతున్న ప్రజలు

# ఎడపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంఅండ్ హెచ్ఓ.



ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (డీఎం అండ్ హెచ్ఓ) శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న పలు రికార్డులను సవివరంగా పరిశీలించారు. అనంతరం ఓపీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగుల వివరాలు, వారికి అందిస్తున్న వైద్య సేవలపై మెడికల్ ఆఫీసర్ వినీత్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలో శుభ్రత,



సిబ్బంది హాజరు, మందుల నిల్వల పరిస్థితిపై కూడా ఆయన ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# పోచారం ప్రాజెక్ట్ నుంచి నీటి విడుదల

### -రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలి..
### -ఎల్లారెడ్డి ఆర్డీవో పార్ధసింహారెడ్డి

**నాగిరెడ్డిపేట్,జనవరి09(ప్రజాజ్యోతి):**
మండలంలోని పోచారం ప్రాజెక్టు నుంచి యాసంగి పంటల సాగు కోసం ఎల్లారెడ్డి ఆర్డీవో పార్ధసింహారెడ్డి,జిల్లా ఎస్ఈ యశశ్వి శుక్రవారం ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు నిండుకుండలా నిండి ఉండడంతో బీ జోన్ రైతుల కోసం 150 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు వారు తెలిపారు.ఆయకట్టు రైతులు నీటిని పొదుపుగా వాడుకొని చివరి ఆయకట్టు రైతులకు అందే విధంగా సహకరించాలని కోరారు.ఈ నీటిని 5 విడతలవారీగా విడుదల చేస్తామని,డిస్ట్రిబ్యూటరీ 45 నుంచి డిస్ట్రిబ్యూటరీ 73 వరకు నీటి ప్రవాహం కొసాగుతుందని అన్నారు. నీటి విడుదల 15 రోజుల పాటు కొనసాగుతుందని, అనంతరం 10 రోజులు నిలిపి వేసి తిరిగి 15 రోజుల పాటు విడుదల చేస్తామని ప్రాజెక్టు డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు.మంజీరా ఆయకట్టు పరిధిలోని పొదలు తొలిగింపు,పూడికత కోసం 2కోట్ల 08లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాని,నీటి ప్రవాహం తగ్గాక



టెండర్ ద్వారా వాటి మరమ్మత్తులు చేపడుతామని డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ రాజేశ్వర్,ఏఈ అక్షయ్,పోచారం గ్రామా సర్పంచ్ నీరుడి సంజీవరావు పోచారం,గ్రామా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా సర్పంచ్ చర్యలు

**రాజంపేట జనవరి 9 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండల కేంద్రంలోని పలు కాలనీల్లో డ్రైనేజీ మురికి నీరు నిలిచిపోవడంతో దుర్వాసనతో పాటు ఈగలు, దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని గమనించిన సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణ నిర్ణయం తీసుకున్నారు. సర్పంచ్ శ్రీకాంత్ స్వయంగా గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించి డ్రైనేజీ సమస్యల దుస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఆయన, మండల అభివృద్ధి అధికారి బాలకృష్ణ, గ్రామ కార్యదర్శి అశోక్ కుమార్‌లతో కలిసి వెంటనే చర్యలు చేపట్టి డ్రైనేజీ శుభ్రపరిచే పనులు ప్రారంభింపజేశారు. ఫలితంగా కాలనీల్లో నిలిచిపోయిన మురికి నీరు తొలగించబడింది. గ్రామంలో పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణే తన ప్రధాన లక్ష్యమని సర్పంచ్ శ్రీకాంత్ తెలిపారు. డ్రైనేజీ సమస్యలను తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా పరిష్కరించే దిశగా అవసరమైన చర్యలు చేపడతామని



పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రజల సమస్యల వెలికితీతలో ప్రజా జ్యోతి ముందంజలో: తహసిల్దార్ జానకి



**రాజంపేట జనవరి 9 (ప్రజా జ్యోతి)**
అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల మధ్య అనుసంధానంగా ఉంటూ ప్రజల సమస్యలను వెలికితీయడంలో ప్రజా జ్యోతి దినపత్రిక ముందంజలో ఉందని తహసిల్దార్ జానకి అన్నారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా జ్యోతి ప్రతినిధి బద్రి స్వామి ఆధ్వర్యంలో ప్రజా జ్యోతి దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జానకి మాట్లాడుతూ, సమాజంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రజా జ్యోతి దినపత్రిక ప్రజల తరపున నిలిచి ప్రజలకు మద్దతు కూడగట్టుతోందని, పత్రికలో ప్రచురితమయ్యే కథనాలు ప్రజలను ఆకట్టుకునే విధంగా ఉంటాయని అన్నారు. ప్రజా జ్యోతి దినపత్రిక దినదినాభివృద్ధి చెందుతూ పోటీ వాతావరణంలో మరింత ముందుండాలని ఆమె ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, జీపీవోలు రాజు, రమేష్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత లేదు : ఏడీఏ అపర్ణ



**రాజంపేట జనవరి 9 (ప్రజా జ్యోతి)**
రైతులకు కావలసిన యూరియా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని, ఎలాంటి కొరత లేదని కామారెడ్డి జిల్లా అదనపు వ్యవసాయ అధికారి (ఏడీఏ) అపర్ణ స్పష్టం చేశారు. శుక్రవారం రాజంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఏర్పాటు చేసిన యూరియా పంపిణీ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ నిల్వ ఉన్న యూరియా స్టాక్ వివరాలను సొసైటీ సీఈవో వెంకటేశ్వర శర్మను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, ఎకరానికి మూడు బస్తాల చొప్పున యూరియా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా జరుగుతోందని, అవసరానికి తగినంత నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం సూచించిన విధంగా మాత్రమే ఎరువులను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శృతి, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## శివాయిపల్లి గ్రామంలో డ్రైనేజీ పనులు ప్రారంభం

**రాజంపేట జనవరి 9 (ప్రజా జ్యోతి)**



రాజంపేట మండల పరిధిలోని శివాయిపల్లి గ్రామంలో బీసీ కాలనీలో డ్రైనేజీలు పూర్తిగా మట్టితో నిండిపోవడంతో మురికి నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిని గమనించిన గ్రామ సర్పంచ్ బక్కి సంధ్య బాలరాజ్ వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు. సర్పంచ్ సంధ్య బాలరాజ్ స్వయంగా గ్రామంలో పర్యటించి డ్రైనేజీ పరిస్థితిని పరిశీలించారు. డ్రైనేజీలు పూర్తిగా మట్టితో మూసుకుపోయాయని గుర్తించిన అనంతరం, జేసీబీ సాయంతో డ్రైనేజీ శుభ్రపరిచే పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పనుల ద్వారా డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామంలో పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ సంధ్య బాలరాజ్ తెలిపారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తూ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ శారదా శిశు మందిర్‌లో ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు






**రాజంపేట జనవరి 9 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ శారదా శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగవల్లి ముగ్గుల పోటీలు, గాలిపటాలు ఎగరవేయడం వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఉల్లాసంగా పాల్గొని సంక్రాంతి సందడి నెలకొల్పారు. ముగ్గుల పోటీలు, గాలిపటాల కార్యక్రమాలు చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పండరినాథ్, ఉపాధ్యాయులు ప్రభాకర్, సుస్మిత, స్వప్న, నవ్య, సమీర, రేణుక, సుమలత, అఖిల, సౌజన్య తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## పిట్లం విద్యార్థి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపిక

**పిట్లం జనవరి 09 (ప్రజా జ్యోతి)**
పిట్లం మండలానికి చెందిన జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి ఎన్. శ్రీరామ్ అథ్లెటిక్స్‌లో ప్రతిభ చాటాడు. కామారెడ్డి జిల్లాలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన అండర్--20 బాలురు 400 మీటర్ల పరుగులో గోల్డ్ మెడల్ సాధించి ఘన విజయం సాధించాడు. ఈ ప్రతిభతో ఈ నెల 18న అదిలాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీరామ్ ఎంపికయ్యాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవి సింగ్, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ తదితరులు శ్రీరామ్‌ను అభినందించారు



# ఉపాధి హామీ చట్టం మార్పుపై రాజకీయ పార్టీల దుష్ప్రచారం

### –బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు

**నాగిరెడ్డిపేట్,జనవరి09(ప్రజాజ్యోతి):**
ఉపాధి హామీ చట్టం మార్పుపై రాజకీయ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ నిరుపేదలకు ఉపాధి హామీతోపాటు జీవనోపాధిని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ (వీబీ–జీ రాం జీ) చఅబశ్రీశ్రీట్టంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీని, బీజేపీని విమర్శించడమే లక్ష్యంగా కాంగ్రెస్ సహా ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయఅబశ్రీశ్రీని విమఅబశ్రీశ్రీర్శించారు. ఈ చట్టంపై అవాస్తవాలను వ్యాప్తి చేస్తూ ప్రజల్లో అపోహలు, అపార్థాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న ప్రతిపక్షల కుట్రలను పటాపంచలు చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ ల తప్పుడు ప్రచారాన్ని క్షత్రస్థాయిలో సమర్థవంతంగా తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షమం కోసం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పిస్తూ,అవి అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పార్టీ శ్రేణులు మరింత చురుకుగా పనిచేయాలన్నారు.గతంలో ఈ పథకం కింద 100 రోజుల పనిదినాలు కల్పించేవారని దానిని ఇప్పుడు 125 రోజులకు పెంచారని వివరించారు.గత పాలకులు కేవలం తమకు



అనుకూలంగా ఉన్న పనులను మాత్రమే చేసిందన్నారు. ప్రస్తుతం అలాకాకుండా గ్రామ సభ నిర్ణయం మేరకు పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఇటువంటి చట్టంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.ప్రధానంగా గ్రామ అభివృద్ధి యువతకు ఉపాధి కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని దినేస్? అన్నారు. గత పాలకులు కాంగ్రెస్ నాయకులు సీఎం సభలకు ఉపాధి హామీ చట్ట నిధులు వినియోగించడం దారుణమని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు హన్మాండ్లు,మండల బీజేపీ నాయకులు బోయిని బాలయ్య,కిషన్,రాజు,అంజయ్య,నరేందర్ రెడ్డి,సిద్దిరాములు పాల్గొన్నారు.

# ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన తాసిల్దార్



**సదాశివనగర్ జనవరి9 (ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని మండల తాసిల్దార్ ఆకుల సత్యనారాయణ గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన ఆధార్ సేవలు ఇకపై మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కొత్త ఆధార్ నమోదు, చిరునామా మార్పు, ఫోన్ నంబర్ అప్‌డేట్, బయోమెట్రిక్ సవరణలు వంటి సేవలు ఒకేచోట పొందవచ్చన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే సేవలు పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తాసిల్దార్ పేర్కొన్నారు. ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలు తమ అవసరాలను తీర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుదాం

### – ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం చిన్నారులకు అవసరం
### – తలసేమియా వ్యాధి చిన్నారులను కాపాడుదాం

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 9. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సోమవారం రోజున లక్ష్మదేవి గార్డెన్స్ లో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని ఆర్కే డిగ్రీ కళాశాల,సాందీపని డిగ్రీ కళాశాల,స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమాద్ లు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా విద్యార్థులతో వారు మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 200 మందికి పైగా ఉన్నారని వారికి ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం జీవితాంతం అవసరం ఉంటుందని రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుదామని విద్యార్థులకు సూచించారు. ఒక రక్తదాత ఇచ్చే రక్తంతో ఒక చిన్నారి ప్రాణాలను 15 నుండి 20 రోజుల పాటు కాపాడవచ్చునని అలాంటి చిన్నారులు రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది ఉన్నారని వారి చిన్న ఆ చిన్నారుల



ప్రాణాలను కాపాడడం కోసం 2023 నుండి నేటి వరకు ఐదు వేల యూనిట్ల రక్తాన్ని రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాల ద్వారా సేకరించి అందజేయడం జరిగిందని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు,యువజన సంఘాలు జిల్లావ్యాప్తంగా ఉన్న యువత రక్తదానానికి కదిలి రావాలని అన్నారు మరిన్ని వివరాల కోసం 9492874006,88973 49872 నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,డాక్టర్ పుట్ల అనిల్,డాక్టర్ వేద ప్రకాష్,ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్ లు పాల్గొనడం జరిగింది.

# మోడల్ స్కూల్లో వివేకానంద జయంతి



**ఎల్లారెడ్డి, జనవరి–9(ప్రజా జ్యోతి)**
మోడల్ స్కూల్లో వివేకానంద జయంతి ఎల్లారెడ్డి మోడల్ స్కూల్లో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనిల్ రెడ్డి ప్రిన్సిపల్ గాంధీ పూలమాలలలో వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనిల్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఆదర్శ ప్రాయుడు అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జహంగీర్ లక్ష్మణ సింగ్ ప్రియదర్శిని బలవంతరావు విద్యారమణ పాల్గొన్నారు.

# కేటీఆర్ దిష్టిబొమ్మ దగనం

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 9**
బీబీపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున బస్టాండు చౌరస్తా వద్ద బీబీపేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లుగారి మహేష్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్నం చేయడం జరిగింది.
మొన్న జరిగినటువంటి ప్రెస్ మీట్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మా ప్రియతమ నేత రాహుల్ గాంధీ పై అలాగే రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్నం చేయడం జరిగింది. కేటీఆర్ డౌన్ డౌన్ అనే నినాదాలు చేశారు. కేటీఆర్ ఖబడ్దార్ అంటూ ఇక ముందు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే బీబీపేట మండల యూత్ కాంగ్రెస్ తరుపున ఊరుకునేది లేదంటూ తీవ్రంగా ఖండిస్తుంది అంటూ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బీబీపేట మండల యూత్ అధ్యక్షులు మల్లు గారి మహేష్,స్వామి, ప్రవీణ్, మహేందర్, రవి, సంతు, మాణిక్యం, శివ, అన్వేష్, స్వామి మరియు విలేజ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అలాగే యువజన నాయకులు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

### సమాజంలో సేవ గుణం అలవర్చుకోవాలి
### ప్రతీ ఒక్కరూ దేశం కోసం సమాజం కోసం పని చేయాలి
### దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉంది

**సదాశివనగర్ జనవరి 9 (ప్రజాజ్యోతి)**
ఇన్స్‌పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ (Xూ=ణ) మరియు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ూదీవూ) సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద 163వ జయంతిని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల సదాశివనగర్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త అమృత రాజేందర్ మాట్లాడుతూ.. చికాగో లో జరిగిన సర్వమత మహాసభలో స్వామి వివేకానంద ప్రపంచానికి భారత ఖ్యాతిని ఖండాలకు వ్యాపింపజేసిన మహోన్నత వ్యక్తి, ఆయన బాల్యం నుండి స్వతహాగా అనుభూతి చెందితే తప్ప నమ్మని వ్యక్తి, గురువు శ్రీ రామకృష్ణ పరమహంస సాంగత్యంలో గురు శిష్యుల అనుబంధం గురు పరంపరకు అద్దం పడుతుంది. వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం సాధ్యం అని దేశసేవ, జాతీయత వంటి అంశాలపై వివరంగా మాట్లాడారు, శీల నిర్మాణం జరిగితే ఏ శక్తి మిమ్మల్ని ఓడించడం సాధ్యం కాదు, తల్లి దండ్రుల మార్గ దర్శనం లో గురువుల మార్గదర్శనం స్వామి వివేకానంద ప్రపంచానికి యువతకు దిక్సూచి గా తయారయ్యాడు. ఉక్కు కండరాలు పవిత్రమైన మనసు ఉన్న వ్యక్తులు వంద మంది ఇస్తే దేశ రాతను మారుస్తా అన్న తీరు, లక్ష్యం చేరేవరకు విశ్రమించకు అని స్ఫూర్తి నింపిన సూక్తులు యువతకు ప్రేరణ అన్నారు.
యువత చదువుతో పాటు సేవాభావం, క్రమశిక్షణ, దేశభక్తిని అలవర్చుకొని సమాజ నిర్మాణంలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి సంజయ్, ఐ ఎస్ ఆర్ డి ప్రతినిధులు సోలంకి రవళి, పాఠశాల ఉపాధ్యాయులు స్వరూప రాణి, వాడికారి నవీన్, రమేష్, శ్రీకాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 9**

గ్రామీణ రైతుల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడం, మట్టి ఆరోగ్యాన్ని పరిరక్షించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (చీవీచీఖీ) పథకంపై రైతులకు అవగాహన కల్పించేందుకు వడ్డేపల్లిలోని రైతు వేదికలో శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సహజ వనరుల ఆధారిత ప్రకృతి వ్యవసాయం చేపట్టడం ద్వారా రైతులకు కలిగే లాభాలపై విస్తృతంగా వివరించారు. ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయ విధానాలు, జీవామృతం, ఘనజీవామృతం తయారీ పద్ధతులు, దేశీ ఆవుల ప్రాముఖ్యత, మట్టిలో సూక్ష్మజీవుల పాత్ర, పంట ఖర్చులు తగ్గించి లాభాలు పెంచుకునే మార్గాలపై రైతులకు అవగాహన కల్పించారు.

ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారాన్ని కాపాడడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి సాధ్యమవుతుందని, దీర్ఘకాలంలో ఇది రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని అధికారులు తెలిపారు. అలాగే ప్రభుత్వ పథకాల ద్వారా లభించే ప్రోత్సాహకాలు, సాంకేతిక సహకారం గురించి కూడా



వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమర్ ప్రసాద్, ఏఈఓ సాగర్, గ్రామ సర్పంచ్ అంజయ్య పాల్గొని రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని ప్రోత్సహించారు. పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు హాజరై సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# భావితరపు సైంటిస్టులను తయారుచేసిన ఉపాధ్యాయులు





**కామారెడ్డి ప్రతినిధి జనవరి 9. (ప్రజాజ్యోతి)**

గత రెండు రోజులుగా కొనసాగుతున్న రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ నేడు మూడవ రోజుతో ముగిసింది రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 870 ప్రదర్శనలు 1700 మంది విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొని 7 విభాగాలలో అద్భుతమైన ప్రదర్శనను చూపి జూనియర్, సీనియర్, నేషనల్ మరియు సౌత్ ఇండియా స్థాయిలకు ప్రతి విభాగం నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది స్థానిక శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి శుక్రవారం ప్రదర్శనను సందర్శించి విద్యార్థులను అభినందించడమే కాకుండా ఒక్కొక్కరికి ప్రాజెక్టు వారీగా వివరాలను అడిగి తెలుసుకుని అవి సమాజానికి ఏ విధంగా ఉపయోగపడతాయో ఏ ఉద్దేశంతో తయారు చేశారు తెలుసుకొని వ్యక్తిగతంగా అభినందించడం జరిగింది. అంతేకాక విద్యార్థులకు సమాజానికి అవసరమైన ఆవిష్కరణ చేయాలని సూచించి ఉత్తేజ పరచడం జరిగింది చివరగా ముగింపు సమావేశం శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి అధ్యక్షతన చిన్నమైల్ అంజా రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయగా ప్రారంభించుకోవడం జరిగింది సైన్స్ ఫెయిర్ సందర్భంగా ప్రదర్శించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన సభాధ్యక్షులు రమణా రెడ్డి ఉపాధ్యాయులు పాత్ర గురించి సమాజంలో ఉన్నతమైనదిగా ప్రతి విద్యార్థిని ఎన్నడూ మర్చిపోని విధంగా ఉంటుందని కొనియాడినారు అదేవిధంగా విద్యార్థులను విద్య అర్జించడం లోనే కాక సర్వతో ముఖాభివృద్ధి సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఉపాధ్యాయులు ఆ విధంగా కృషి చేయాలని సూచించినారు జిల్లా సైన్స్ అధికారి సిద్ధ రామ్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాల గురించి సవివరంగా తెలియజేసి సహకరించిన 33 జిల్లాల అధికారులకు ఉపాధ్యాయులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేసినారు




డైరెక్టర్ నికోలాస్ మాట్లాడుతూ ప్రభుత్వం అనేకమైన పథకాలను రూపొందించడంతోపాటు విద్యాభివృద్ధి కొరకు మరియు విద్యార్థుల సంక్షమానికి కొత్త కొత్త కార్యక్రమాలు ఎన్నో చేబడుతున్నామని అవి విద్యార్థుల విద్యాభివృద్ధికే కాక సహ పాఠ్యాంశాలలో అభివృద్ధికి కూడా దోహదపడుతున్నాయని వివరించినారు ముఖ్య అతిథి శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు దేశభక్తి కూడా అవసరమని మారుతున్న సమాజపు అవసరాలకు అనుగుణంగా నూతన ఆవిష్కరణలను రూపొందించాలని ఆ విధంగా విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపినారు తదుపరి వివిధ విభాగాలలో ఉత్తమ ప్రదర్శనను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్ల ప్రధానమంత్రి కార్యక్రమం ముగిసింది.

## వాణి విద్యాలయంలో సంక్రాంతి సంబురాలు

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 9**

బీబీపేట మండల కేంద్రంలోని వాణి విద్యాలయం పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగవల్లి ముగ్గుల పోటీలు, గాలిపటాలు ఎగరవేయడం వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఉల్లాసంగా పాల్గొని సంక్రాంతి సందడి నెలకొల్పారు. ముగ్గుల పోటీలు, గాలిపటాల కార్యక్రమాలు చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి అలాగే సంక్రాంతి పండుగ వేడుకలను కుటుంబ సభ్యులతో అందరూ కలిసి సంతోషాలతో చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజ్ గౌడ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో పూర్తి చేయాలి : ఎండీఓ బాలకృష్ణ



**రాజంపేట జనవరి 9 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు సకాలంలో నిర్మించుకుని పూర్తి చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి బాలకృష్ణ కోరారు. శుక్రవారం రాజంపేట మండలంలో ఇద్దరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఇళ్లు లేని నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని, ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అబర్ ఇమాముద్దీన్, గ్రామ కార్యదర్శి అశోక్ కుమార్, సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, ఉప సర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ, కుంభాజీ నరేష్ చారి, పందుల చిన్నస్వామి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 53వ రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన



**రామారెడ్డి జనవరి 09 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి పట్టణంలోని విద్యానికేతన్ హై స్కూల్లో జరుపుతున్నటువంటి 53వ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను శుక్రవారం కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రదర్శించడం జరిగింది. వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు మరియు వారి గైడ్ టీచర్లు ప్రదర్శించినటు వంటి ఉత్తమ ఎగ్జిబిషన్ ను శాసనసభ్యులు తిలకించి, సంతోషం వ్యక్తం చేశారు.ప్రాజెక్టుల గురించి వివరాలను వారిని మరియు వారిని గైడ్ చేస్తున్న టీచర్లను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామిరెడ్డి మరియు పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాలకిషన్, రమేష్ రెడ్డి ,శ్రీనివాస చారి వివిధ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## బోరు మోటారు బిగించిన గ్రామ పంచాయతీ సిబ్బంది

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 9**

బీబీపేట మండలంలోనీ యాడవరం గ్రామంలో మూడవ వార్డులో నీటి సమస్య ఉందని వార్డు సభ్యులు తెలపగా గ్రామ సర్పంచ్ గొబ్బూరి సుధారాణి బాపురెడ్డి వెంటనే స్పందించి మోటరు ను తెప్పించి గ్రామ పంచాయతీ సిబ్బందితో మోటరును దింపించి నీటిని బయటకు తీయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొబ్బూరి సుధారాణి బాపురెడ్డి ఏ ఈ రజిత క్వార్ట్ కంట్రోలర్ ఏ ఈ రాజశేఖర్ , వార్డ్ నంబర్ కుమ్మరి రమేష్ మరియు గ్రామ పెద్దలుమరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు

## స్థానిక ఎస్సై శివకుమార్

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 9**

నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల్లో శుక్రవారం ఎస్సై శివకుమార్ పలు కిరాణా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాబోయే సంక్రాంతి పండగను దృష్టిలో ఉంచుకుని నిషేధిత చైనా మాంజాను ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మకూడదని కిరాణా షాప్ యజమానులకు ఆయన స్పష్టంగా ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, చైనా మాంజా వాడకం వల్లఓమనుషులకు తీవ్ర గాయాలు కలగడమే కాకుండా పక్షులు, జంతువులు కూడా ప్రాణాపాయ పరిస్థితులను ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు. గతంలో చోటుచేసుకున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చైనా మాంజాను పూర్తిగా నిషేధించిందని గుర్తు చేశారు.

నిషేధిత చైనా మాంజాను ఎవరైనా అక్రమంగా నిల్వ చేయడం లేదా విక్రయించడం జరుగుతుందని తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, అవసరమైతే కేసులు నమోదు చేస్తామని ఎస్సై




శివకుమార్ హెచ్చరించారు. ప్రజలందరూ సహకరించి సురక్షతమైన సంక్రాంతి పండగను జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అచ్చంపేట పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 9**

నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామంలోని పాఠశాలల్లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ప్రాంగణాల్లో రంగురంగుల ముగ్గులు వేయడంతో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలు ఉత్సాహంగా జరిగి, ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసలు అందాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత, సంప్రదాయాల విలువలను విద్యార్థులకు వివరించారు. పంటల పండుగగా సంక్రాంతి ప్రత్యేకతను తెలియజేస్తూ, విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలల్లో నిర్వహించిన ఈ సంబరాలు విద్యార్థుల్లో సాంస్కృతిక చైతన్యాన్ని



పెంపొందించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాలూ సింగ్, ఉపాధ్యాయ బృందం సాయి ప్రసాద్, మౌనిక, సుష్మ, వినోదం పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి జనవరి 09**

మద్నూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమాన్ని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హనుమంత్ యాదవ్ నేతృత్వంలో నిర్వహించారు. ఇటీవల జరిగిన ప్రెస్ మీట్‌లో కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై, అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఈ దిష్టిబొమ్మ దహనం నిర్వహించినట్లు యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఇటువంటి వ్యాఖ్యలను యూత్ కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే మరింత గట్టి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఐవైసీ జిల్లా జనరల్ సెక్రటరీ మహమ్మద్ అబ్బు, ఐవైసీ జిల్లా జనరల్ సెక్రటరీ అజీమ్ పటేల్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు బస్వరాజ్ పటేల్, గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు బాలు యాదవ్, గంగాధర్, అబ్బు, అవినాష్, సాయబ్ రావ్, యువజన శామ్ తదితర నాయకులు పాల్గొన్నారు.




# ఉత్సాహంగా కొండా మిరతాయి క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం...






**నాగిరెడ్డిపేట్, జనవరి 9 (ప్రజాజ్యోతి):**

బీజేపీ నాయకురాలు కొండా మిరతాయి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నక్రికెట్ ప్రీమియర్ లీగ్ శుక్రవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. మండల కేంద్రంలోని మాల్తుమ్మెద విత్తనోత్పత్తి క్షేత్రంలో ఈ నెల 11 వరకు మూడు రోజులపాటు పోటీలు జరుగనున్నాయి. ఈ క్రీడా పోటీలను బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా క్రీడల ద్వారా మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలనే సంకల్పంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రికెట్ ప్రీమియర్ లీగ్ లో మొత్తం 16 జట్టులు ఆడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై భార్గవ్ గౌడ్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు హన్మాండ్లు, బీజేపీ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఈశ్వర్ గౌడ్, నాయకులు బోయిని బాలయ్య, కిషన్, రాజు, అంజయ్య, నరేందర్ రెడ్డి, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయి ప్రతిభ.. కె.టి.ఎస్ విద్యార్థుల ఘనత

**గాంధారి, జనవరి 9 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని కె.టి.ఎస్ హై స్కూల్‌కు చెందిన విద్యార్థులు అథ్లెటిక్స్‌లో ప్రతిభ చూపుతూ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పాఠశాలకే గర్వకారణంగా నిలిచిందని పాఠశాల ప్రిన్సిపాల్ పరశురామ్ తెలిపారు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు సాయి చెల్సియా రాథోడ్ మరియు ధరందాస్ అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. క్రీడల్లో విజయం సాధించడానికి కఠినమైన సాధన, క్రమశిక్షణ అవసరమని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుండాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో కూడా మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ విజయంపై పాఠశాల డైరెక్టర్ సూరత్ రామ్, హరి సింగ్, విజయ్ తో పాటు ఉపాధ్యాయుల బృందం విద్యార్థులను ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.



# నూతన సర్పంచులు గ్రామ అభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందించాలి

-కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తలకు గుర్తింపు,గౌరవం
-పార్టీకి వెన్నుపోటు పొడిచే వారిపై కఠిన చర్యలు...
-కాంగ్రెస్ పార్టీ అంటే డిసిప్లిన్ డిసిప్లిన్ అంటే కాంగ్రెస్
-ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు







నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి),జనవరి9(ప్రజాజ్యోతి): ఎల్లారెడ్డి నియోజక వర్గంలో గెలుపొందిన నూతన సర్పంచులు గ్రామ అభివృద్దే ధ్యేయంగా సుపరిపాలన అందించాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు.శుక్రవారం లింగంపేట మండల కేంద్రంలోని జివిఆర్ గార్డెన్ లో ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నూతన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు మరియు వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ లు అందరూ తమ విధులు పట్ల అవగాహన కలిగి ఉండాలని పాలకవర్గ సభ్యులు పరస్పర సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు.సర్పంచ్ ల విధి నిర్వహణలో వారికి పూర్తిగా స్వేచ్ఛ ఇవ్వాలని,మహిళా సర్పంచ్ ల స్థానంలో కుటుంబ సభ్యులు జోక్యం చేసుకోకుండా వారి యొక్క విధులు నిర్వహించాలని చెప్పారు.గ్రామాల అభివృద్ధికి ప్రతీ సర్పంచ్ కు తాను పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.నూతన సర్పంచులు పార్టీలకు అతీతంగా పనిచేయాలని, గ్రామ అభివృద్ధికి కృషి చేయాలనీ తెలిపారు.సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసిన నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

**గత ప్రభుత్వంలో నియోజకవర్గంపై నిర్లక్ష్యం**

ఎల్లారెడ్డి నియోజక వర్గం గత ప్రభుత్వంలోనిర్లక్ష్యనికి గురి అయిందని,ఇప్పుడు మనం అందరం కలిసి పునర్నిర్మాణం చేసుకుంటూ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేదుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు..ప్రతీ గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు,త్రాగు నీరు, ప్రాథమిక ఆరోగ్యం మరియు ఇతర మౌలిక సదుపాయల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.

**ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో లైబ్రరీ ఏర్పాటు చేయాలి...**

నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో లైబ్రరీ ఏర్పాటు చేయాలని,నెలకు రెండు సార్లు ప్రభుత్వ పాఠశాలల్లో జీపీ పాలకవర్గం మొత్తం వెళ్లి మధ్యాహ్నం భోజనం చేయాలని సూచించారు.

**పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి**

నియోజకవర్గంలో ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం తన ఆశయం అని పేర్కొన్నారు.అదేవిధంగా సర్పంచులు ముందుకు సాగాలని,అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షమ పథకాలు అందించడం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 46 సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికై చరిత్ర సృష్టించామని,నియోజకవర్గంలో 209 గ్రామ పంచాయతీల్లో 176 చోట్ల కాంగ్రెస్ జెండా ఎగిరిందని,కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఇదే ఉత్సాహంతో రాబోయే మున్సిపల్ మరియు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఇంతకంటే మంచి ఫలితాలను సాధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బహుమతిగా అందించాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా మండల అధ్యక్షులు,ఏఎంసి చైర్మన్ లు,పార్టీ సీనియర్ నాయకులు, నూతన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్స్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాల తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో









గాంధారి, జనవరి 9 (ప్రజాజ్యోతి) గాంధారి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్ సురేందర్ మరియు ఎంపీడీవో రాజేశ్వర్ సందర్శించారు.ఈ సందర్భంగా వారు పాఠశాలలో విద్యార్థినుల కోసం ఏర్పాటుచేసిన వసతులను సమీక్షించారు. ముఖ్యంగా విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి, వంటశాల నిర్వహణపై ఆరా తీశారు. భోజనం పరిశుభ్రంగా, పౌష్టికంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.అదేవిధంగా పాఠశాలలోని బాత్‌రూమ్‌లు, మరుగుదొడ్ల పరిశుభ్రతను తనిఖీ చేసి, హాస్టల్ పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతపై ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు.పాఠశాల నిర్వహణపై అధికారుల సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు, అవసరమైన చోట మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ముదెల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శ



గాంధారి, జనవరి 9 (ప్రజాజ్యోతి) గాంధారి మండల ముదెల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకులు అర్కల మోహన్ తండ్రి అర్కల భాగయ్య శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వెంటనే ముదెల్లి గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో మనోధైర్యం కోల్పోవద్దని ఓదార్పు మాటలు చెప్పారు. అర్కల భాగయ్య మరణం కుటుంబానికే కాకుండా గ్రామానికి తీరని లోటని ఆయన పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వెంట బి.ఆర్.ఎస్ మాజీ జెడ్పిటిసి హరలే తానాజీ రావు, గాంధారి మండల బి.ఆర్.ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## ఆరేపల్లి సర్పంచ్‌కు కాంగ్రెస్ నేతల అభినందనలు



రాజంపేట జనవరి 9 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి, ఆరేపల్లి గ్రామ సర్పంచ్ పాట్లే రోజా కృష్ణారావును కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాదవ రెడ్డి, పొందుర్తి గ్రామ సర్పంచ్ బూర్గుల బాబుతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు యాదవ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షమమే లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తోందని అన్నారు. పేద ప్రజల కోసం ఇంద్రమ్మ ఇళ్లు, రైతుల కోసం రైతు భరోసా, రేషన్ కార్డులు, మహిళల కోసం పలు సంక్షమ పథకాలు ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. మహిళలు స్వయం సమృద్ధిగా తమ కాళ్లపై తాము నిలబడి, నిజాయితీగా పని చేస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## ఎస్ వి గార్డెన్ పై విచారణ

భిక్కనూరు, జనవరి 9 (ప్రజా జ్యోతి) భిక్కనూరు పట్టణంలో గల ఎస్వీ గార్డెన్ పై వచ్చిన పలు ఆరోపణల రీత్యా ఆర్టిఐ జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ ఇటీవల ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో, శుక్రవారం రోజు డిఎల్పిఓ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామపంచాయతీ ఈవో మహేష్ గౌడ్, వార్డు మెంబర్ల సమక్షంలో గంగల రవీందర్ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టడం జరిగింది. ఈ విచారణలో ఏమైనా కబ్జా, అవినీతి జరిగినట్టు రుజువైతే పై అధికారుల సమక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# గాంధారిలో లబనా సమాజ్ ఘన ర్యాలీ

## రామేశ్వర్ నాయక్, బాబు సింగ్ మహారాజ్‌లకు ఘన స్వాగతం 3 కిలోమీటర్ల ర్యాలీ.. క్రేన్‌తో భారీ గజమాలలు.. జనసంద్రమైన గాంధారి



**గాంధారి, జనవరి 9 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ లబనా సమాజం ఆధ్వర్యంలో లబనా గురు సాహెబ్ 350వ సత్తావది ప్రచార కార్యక్రమం గాంధారి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహారాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి చైర్మన్ రామేశ్వర్ నాయక్, సంత్ బాబు సింగ్ మహారాజ్, పౌర దేవి పీఠాధిపతి, ఎమ్మెల్సీని లబనా సమాజం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా గాంధారిలో సుమారు మూడు కిలోమీటర్ల మేర కార్లు, మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. నెహ్రూ చౌరస్తాలో రామేశ్వర్ నాయక్, బాబు సింగ్ మహారాజ్, సూరజ్ మహారాజ్‌లకు క్రేన్ ద్వారా భారీ గజమాలలు వేసి ఘనంగా సత్కరించారు. లబనా సమాజ నినాదాలతో గాంధారి పట్టణం హెూరెత్తింది. ఈ కార్యక్రమంలో నాయక్‌కడలు, కారోబారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, చైర్మన్లు, యువకులు, మహిళలు సహా వందల సంఖ్యలో లబనా సమాజ ప్రజలు పాల్గొని అతిథులకు ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమం తాన్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో జరగగా, అమర్ సింగ్ నాయక్, జిల్లా ప్రెసిడెంట్ బంతి లాల్, మండల్ ప్రెసిడెంట్ దర్బార్, మాజీ ఎంపీపీ దసరాత్ నాయక్, మాజీ ఎంపీటీసీ జగదీష్ నాయక్, మాజీ సర్పంచ్ బిషన్ నాయక్, రాతిరామ్ నాయక్, చద్మల్ తాండ సర్పంచ్ దేవి సింగ్ నాయక్, తిప్పారం సర్పంచ్ గంగారాం, బోర్గి సర్పంచ్ గోవింద్ సింగ్, కొండాపూర్ తాండ సర్పంచ్ అన్నస్ రావు నాయక్, బీర్మల్ తాండ సర్పంచ్ జమున దాస్, ఉప సర్పంచ్ అనంత్రావు, మాజీ ఉపసర్పంచ్ బస్సి నర్సింగ్, ఉప సర్పంచ్ ఉదల్ సింగ్, గోపాల్, భారత్య నాయక్, సాయిమాల్, సరిచంద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాబు సింగ్ మహారాజ్, రామేశ్వర్ నాయక్‌లు మాట్లాడారు. జనవరి 24, 25 తేదీల్లో నాందేడ్‌లో నిర్వహించనున్న 'టెక్ బహదూర్ సహాబ్ చాదర్ ధీ హింద్ధ కార్యక్రమాన్ని, అలాగే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొనే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గోర్ బంజార, లబనా, సిఖ్, సద్గిరి, సింధ్, మోర్య తదితర 9 జాతులు ఐక్యత చాటి సుమారు 20 లక్షల మంది జనసమూహం ఈ సభకు హాజరుకావాలని ఆకాంక్షంచారు. మకర సంక్రాంతి సందర్భంగా ఈ నెల 14న చద్మల్ తాండలో జరిగే లక్ష్మమ్మ జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటామని రామేశ్వర్ నాయక్ తెలిపారు. అనంతరం వారు వెంకటాపూర్ భయఘడ్‌కు బయలుదేరారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి







**ఎల్లారెడ్డి, జనవరి- 9(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మున్సిపల్ కమిషనర్ మహేష్,ఎంపీడీవో తాహెరా బేగం, తహసీల్దార్ ప్రేమ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలు, భోజన వసతి పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న వంటలను, కూరగాయలను పరిశీలించి,రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. తదనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్, ఎంపీడీఓ తాహెరా బేగం, తహసీల్దార్ ప్రేమ్ కుమార్, ఎంపీవో ప్రకాష్, ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిసిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు






**కామారెడ్డి ప్రతినిధి జనవరి 9. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ రాజకీయాల్లో నూతన అధ్యాయం ప్రారంభమైంది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఏలే మల్లికార్జున్ అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించడంతో పాటు, నూతన డీసీసీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం, ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మకాంతరావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్, గ్రంధాలయ చైర్మన్ మద్దిచంద్రకాంత్ రెడ్డి,కామారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ రాజు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి హాజరై, ఏలే మల్లికార్జున్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నూతనంగా ప్రారంభమైన డీసీసీ కార్యాలయం కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు కేంద్రంగా మారి, ప్రజల సమస్యలపై పోరాటానికి బలమైన వేదికగా నిలుస్తుందని నేతలు పేర్కొన్నారు. పార్టీని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత పటిష్టంగా తీర్చిదిద్దడంలో ఏలే మల్లికార్జున్ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కొత్త శక్తిని అందిస్తూ, భవిష్యత్ రాజకీయ పోరాటాలకు బలమైన పునాదిగా నిలిచింది.

# రేషన్ దుకాణం మంజూరు చేయాలనీ ఆర్డీవో కు వినతి

**-వినతి పత్రం అందజేసిన మాటూరు గ్రామపంచాయితీ పాలకవర్గం**

**నాగిరెడ్డిపేట్(ఎలారెడ్డి),జనవరి9(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని మాటూరు గ్రామానికి నూతన రేషన్ దుకాణం మంజూరు చేయాలనీ ఎల్లారెడ్డి ఆర్డీవోకు గ్రామా సర్పంచ్ భాగ్యసతీష్ తో పాటు పాలకవర్గ సభ్యులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా గ్రామంలో 190 రేషన్ కార్డులు ఉన్నాయని,మసాన్ పల్లి,మాటూరు గ్రామానికి కలిపి ఒకటే రేషన్ దుకాణం ఉందని,గ్రామప్రజలు మాసాన్ గ్రామానికి వెళ్లి రేషన్ తీసుకోవడంలో కొంతమేరకు దూరంతో ఇబ్బంది ఉందని కావున మాటూరు గ్రామానికి నూతన రేషన్ దుకాణం మంజూరు చేయాలనీ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్యం,పాలకవర్గ సభ్యులు,నాయకులు సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇస్రోజీవాడి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**కామారెడ్డి రూరల్ జనవరి 9 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులు కలిసి ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండగ కలతో అంగరంగ వైభవంగా మెరిసింది విద్యార్థులు రంగురంగుల ముగ్గులతో పాఠశాల ఆవరణను అందంగా అలంకరించి అందరి మన్ననలు పొందారు సాంప్రదాయ పండుగల ప్రాముఖ్యతను తెలియజేసే ముగ్గుల పోటీలు నిర్వహించడం చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు అదేవిధంగా విద్యార్థులు పతంగులతో ఆటలాడుతూ సంక్రాంతి సంబరాలను మరింత ఉత్సాహంగా జరుపుకున్నారు పతంగుల ఆటలు పాల్గొన్న విద్యార్థుల ఆనందం పాఠశాల అంతట కనిపించింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఉపాధ్యాయులు రంజిత జ్యోతి మౌనిక తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు







# విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరం



జీవదాన్ హైస్కూల్లో ఘనంగా స్పోర్ట్స్ డే



**ఎల్లారెడ్డి, జనవరి 9,(ప్రజా జ్యోతి)**
ప్రతి విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమని ఎల్లారెడ్డి ఎస్ఐ 2 సుబ్రహ్మణ్య చారి అన్నారు. శుక్రవారం జీవదాన్ హైస్కూల్లో స్పోర్ట్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ... ప్రతీ విద్యార్థికి చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమే అని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలి ఆని, ఓటమి గెలుపుకు నాంది కావాలి అని అన్నారు. క్రీడల్లో నైపుణ్య సాధించిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. తాను సైతం అప్పట్లో కబడ్డి ఆడేవారమని గుర్తు చేశారు. విద్యార్థులు సైతం క్రీడల్లో రాణించాలని, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందవచ్చని సూచించారు. ముందుగా విద్యార్థులచే మార్చ్ ఫాస్ట్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ రెవరెండ్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ జోబిష్ తో కలిసి క్రీడా జ్యోతిని వెలిగించారు. క్రీడల ప్రారంభం కంటే ముందు విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యం అందర్నీ ఆకట్టుకుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, పరుగు పందెం, లాంగ్ జంప్, షాట్ పుత్, డిస్కస్ త్రో, తదితర పోటీలు బాల,బాలికలకు వేర్వేరుగా నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేయ నున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ -2 సుబ్రహ్మణ్య చారి, ప్రిన్సిపాల్ ఫాదర్ రెవరెండ్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ జోభిష్, కానిస్టేబుల్ అనిల్ గౌడ్, పీఈటీలు నాగరాజు గౌడ్, స్రవంతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 40--50 ఏళ్లుగా సాగు చేస్తున్న లబనా పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

### వ్యవసాయ సామాజిక సంక్షమ చైర్మన్‌ను కలిసి వినతి పత్రం అందజేసిన లబనా నాయకులు



**గాంధారి, జనవరి 9 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండల పరిధిలో లబనా సమాజం తరతరాలుగా సాగు చేస్తున్న పోడు భూములకు తక్షణం పట్టాలు మంజూరు చేయాలని లబనా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ సామాజిక సంక్షమ చైర్మన్ కోదండరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా లబనా సమాజ అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణలో పోడు భూముల్లో గత 40--50 ఏళ్లుగా తాము నిరంతరంగా సాగు చేస్తున్నామని తెలిపారు. మక్కజొన్న, సోయా, పత్తి వంటి పంటలను సాగు చేస్తూనే కాకుండా, కొన్ని ప్రాంతాల్లో బోరు బావులు ఏర్పాటు చేసి భూములను అభివృద్ధి చేశామని వివరించారు. సాగు చేస్తున్న రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన కోదండరెడ్డి సానుకూలంగా స్పందించారు. ఇది ఎస్టీ--ఎస్సీ వివాద అంశం కాదని, వాస్తవ సాగును ఆధారంగా తీసుకొని సమస్యను పరిశీలిస్తామని స్పష్టం చేశారు. సర్వే రిపోర్టు మేరకు ముఖ్యమంత్రి దృష్టికి విషయం తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకునేలా చేస్తామని, అవసరమైతే స్వయంగా ఫోన్ చేసి పిలుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ఆర్డీఓ, నూతన లబనా సర్పంచులు, ఉప సర్పంచులు, నాయక్ కారోబారులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీపీలు, మాజీ చైర్మన్లు, లబనా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా “ప్రజాజ్యోతి” క్యాలెండర్ ఆవిష్కరణ





**భిక్కనూరు జనవరి 9 (ప్రజాజ్యోతి)**
భిక్కనూరు మండలంలో మొట్టమొదటిసారిగా “ప్రజా జ్యోతి” దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ తాసిల్దార్ సునీతాదేవి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, ఈవో మహేష్ గౌడుల చేతుల మీదుగా ఘనంగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బోడపుంటి శ్రీధర్ మాట్లాడుతూ.... నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ... ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యత యుతంగా వ్యవహరిస్తూ, ప్రతి సమస్యను ప్రశ్నిస్తూ పరిష్కారానికై కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, ప్రభుత్వ కార్యాలయాల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉపాధి హామీ పనులు షురూ

**భిక్కనూరు, జనవరి 9 (ప్రజా జ్యోతి)**
భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో శుక్రవారం రోజు ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ కోడూరి సాయ గౌడ్ ఉపసర్పంచ్ చైతన్య రెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిపిఓ రామస్వామి, నర్సింలు, కార్యదర్శ లక్ష్మి,ఫీల్డ్ అసిస్టెంట్ కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**ఎల్లారెడ్డి, జనవరి-9(ప్రజా జ్యోతి)**
ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు గండిమాసానిపేట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో ముందస్తు సంక్రాంతి సంబురాలను నిర్వహించారు. నాటి సంస్కృతి, సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా నేటి తరానికి తెలియజేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చిన్నారులకు భోగి వేడుక, గొబ్బెమ్మలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. హరిదాసుల విన్యాసాలు అచ్చమైన తెలంగాణ సాంప్రదాయాలతో చిన్నారులు అలరించారు. సంక్రాంతి సమయంలో రైతులు పంట ఉత్పత్తులను విక్రయించి సంతోషంగా ఉంటారని అందుకే ఈ పండుగను ప్రతి ఇంటింటా ఘనంగా జరుపుకుంటారని ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం గాలి పటాలను ఎగురవేసి ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రేణుక, వెంటయ్యా, విద్యార్థులు పాల్గొన్నారు.



## ధర్మకంఠ వద్ద బైక్ టు బైక్ ఢీ.. వృద్ధుడికి తీవ్ర గాయాలు



**గాంధారి, జనవరి 9 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ గ్రామానికి చెందిన విట్టల్ రావు (70) గాంధారి నుంచి స్వగ్రామానికి వెళ్తున్న సమయంలో ధర్మకంఠ హెచ్.పి పెట్రోల్ బంక్ వద్ద ప్రమాదానికి గురయ్యారు. పెట్రోల్ పోసుకునేందుకు మలుపు తిప్పిన సమయంలో, బిక్కనూర్ గ్రామానికి చెందిన రఘు (20) బైక్‌పై సడన్‌గా వచ్చి ఢీ కొట్టడంతో బైక్ టు బైక్ ప్రమాదం చోటు చేసుకుంది.ఈ ప్రమాదంలో ఇద్దరూ రోడ్డుపై పడిపోగా, విట్టల్ రావుకు కుడికాలికి తీవ్రమైన గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళ్తే, రఘు బిక్కనూర్ నుంచి బాన్సువాడ వైపు వెళ్తుండగా గాంధారి ధర్మకంఠ వద్ద విట్టల్ రావు అడ్డుగా రావడంతో ఢీ జరిగినట్లు సమాచారం.స్థానికులు వెంటనే 108 కు ఫోన్ చేయగా అంబులెన్స్ త్వరగా ఘటన స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించి గాంధారి ప్రభుత్వ సి. హెచ్.సి ఆసుపత్రికి తరలించారు. అనంతరం పరిస్థితి సీరియస్ ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, కామారెడ్డికి రిఫర్ చేశారు.ఈ రక్షణ కార్యక్రమంలో 108 ఈఎంటి కమలాకర్, పైలట్ ప్రకాష్ గౌడ్లు పాల్గొన్నారు.



# ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో సీపీ టీం ఘన విజయం





**నిజామాబాద్ రూరల్: జనవరి, 8 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం పోలీస్ కమిషనర్ ఎలెవన్ జట్టు--ప్రెస్ క్లబ్ ఎలెవన్ జట్ల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా జరిగింది. ఈ మ్యాచ్‌లో సీపీ టీం 43 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన పోలీస్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 12 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 133 పరుగులు చేసింది. పోలీస్ జట్టులో ఎస్ఐ కిరణ్ పాల్ అద్భుతమైన ఆటతీరును ప్రదర్శిస్తూ 96 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి 25 పరుగులు చేశారు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన ప్రెస్ క్లబ్ జట్టు 12 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 90 పరుగులకే పరిమితమైంది. బౌలింగ్‌లో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మూడు ఓవర్లు వేసి మూడు వికెట్లు పడగొట్టగా, అదనపు డీసీపీ జి. బస్వా రెడ్డి ఒక వికెట్ తీశారు. ప్రెస్ క్లబ్ జట్టులో శివ ఠాగూర్ 24 పరుగులతో మెరుగైన ప్రదర్శన కనబరిచారు.

ఈ మ్యాచ్‌లో ఉత్తమ బ్యాట్స్‌మన్‌గా ఎస్ఐ కిరణ్ పాల్, ఉత్తమ బౌలర్‌గా శ్యామ్ సుందర్ ఎంపికయ్యారు. వారికి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మరియు అదనపు కలెక్టర్ అంకిత్ బహుమతులు అందజేశారు.



ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ జి. బస్వా రెడ్డి, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, సీఐలు, ఎస్ఐలు, పత్రిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీ అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నమెంట్ ముగింపు

### నిశిత డిగ్రీ కళాశాల విజేత

**నిజామాబాద్ రూరల్: జనవరి, 9 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని అంతర్ కళాశాలల క్రికెట్ (పురుషుల) టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ శుక్రవారం ఉదయం 11 గంటలకు వర్సిటీ క్రీడా మైదానంలో నిర్వహించినట్లు డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ డా. బాలకిషన్ తెలిపారు. ఫైనల్ పోటీలో నిశిత డిగ్రీ కళాశాల, గిరిరాజ్ కళాశాల జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన గిరిరాజ్ కళాశాల మొదట బ్యాటింగ్ ఎంచుకొని 17 ఓవర్లలో 89 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన నిశిత డిగ్రీ కళాశాల 12 ఓవర్లలో 93 పరుగులు సాధించి విజేతగా నిలిచింది. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాంబాబు ముఖ్య అతిథిగా హాజరుకాగా, నిశిత కళాశాల కరస్పాండెంట్ రాజు గారు పాల్గొని విజేతలు, రన్నరప్ జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రాంబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రతిరోజూ క్రీడలకు సమయం కేటాయించాలని, క్రీడల ద్వారా వ్యక్తి సర్వాంగీణ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. విశ్వవిద్యాలయంలో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా సౌకర్యాల అభివృద్ధికి చర్యలు



తీసుకుంటున్నామని పేర్కొన్నారు. క్రీడాకారులు తమ నైపుణ్యాలను మరింత మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు డా. బి. బలమని, డా. సంపత్, డా. కిరణ్ రాథోడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. బి. ఆర్. నేత్యా, జూనియర్ అసిస్టెంట్ జె. నరేశ్‌తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

## రూరల్ ఎమ్మెల్యే ను సన్మానించిన సిర్నాపల్లి సర్పంచ్

**ఇందల్వాయి, జనవరి 09,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

ఇందల్వాయి మండలంలోని సంస్థాన్ సిర్నాపల్లి గ్రామము లో స్థానిక ఎలక్షన్ లో ఘనవిజయం తో సర్పంచిగా గెలిచిన పోగుల అనిత సాయి కృష్ణ శుక్రవారం ఉదయం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి క్యాంపు కార్యాలయంలో కలసి ఆయనకు శాలువాతో సన్మానం చేసి మర్యాదపూర్వకంగా కలిశారు, అలాగే నూతనంగా సిర్నాపల్లి సర్పంచిగా గెలుపొందిన పోగుల అనిత సాయి కృష్ణ మరియు వార్డు సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. చాలా చిన్న వయసులో సర్పంచ్ బాధ్యతలు చేపట్టినందుకు మొదటి మెట్టుగా భావించి ఒక పెద్ద నాయకుడిగా ఎదగాలని ఆయన కోరారు. ఈ కలయికలో గ్రామ సర్పంచ్ తమ గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను గ్రామానికి కావలసిన అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారితో చర్చించారు. అలాగే సిర్నాపల్లి గ్రామానికి నాకు చాలా మంచి అనుభవం అనుబంధం ఉందని గ్రామానికి కావలసిన అభివృద్ధి విషయంలో నేను పూర్తిగా మీకు సహకరిస్తానని గ్రామంలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిత,సాయి కృష్ణ, తోపాటు వార్డు మెంబర్ బానోవత్ గణేష్, పోగుల గంగాధర్, గాజం రమేష్, సుప్పరి భాగ్య, దూలాల మాధవి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ నవీన్ గౌడ్,అలుక సాయిలు, యాచారం సాయిలు, చుక్క బొట్ల గంగవ్వ,గుండ్ల లక్ష్మ, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ అరవింద్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరిన గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు.



**రెంజల్, జనవరి 09(ప్రజాజ్యోతి ):**



రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల గ్రామ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు బైండ్ల నగేష్, గ్రామ సేవలాల్ తాండా యువకులు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపి ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలని ఆయన తెలియజేస్తు బిజెపి పార్టీలో చేరిన వారికి బీజేపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు నగేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీలా సర్పంచ్ యోగేష్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు గోపికృష్ణ, రవి, వెంకటేష్, బిక్కుమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ రూరల్: జనవరి, 9 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్కాపూర్ తండాకు చెందిన నెనవత్ తోప్య ముత్రపిండాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గత కొన్ని రోజులుగా ఆరోగ్యం మరింత క్షణించడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి దృష్టికి రాగా, ఆయన వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.6 లక్షల విలువైన ఎల్ఓసీని మంజూరు చేయించారు. ఎమ్మెల్యే చొరవతో బాధితుడికి మెరుగైన వైద్య చికిత్స అందే అవకాశం ఏర్పడింది. ఎమ్మెల్యే సహకారంతో చికిత్స కొనసాగుతుండటంపై బాధిత కుటుంబ సభ్యులు డాక్టర్ భూపతి రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే సేవలను వారు అభినందించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు బిక్కనూరు విద్యార్థులు

**భిక్కనూరు జనవరి 9 (ప్రజా జ్యోతి)**



కామారెడ్డి జిల్లాలో జరిగినటువంటి 11 జిల్లా స్థాయి సబ్ జూనియర్ రన్నింగ్ పోటీల్లో జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలకు చెందిన నందిని- గోల్డ్ మెడల్ఖ14 శ్రీవిద్య-400 మాత్రసా గోల్డ్ఖ.20 మధుప్రియ-400ఏతీ గోల్డ్.ఖ/12రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోచ్ భరత్ రాజ్ మాట్లాడుతూ...విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో ఆనందం వ్యక్తం చేశాడు.

# సర్పంచులు-వార్డు సభ్యులకు సన్మానం





## సంక్షమ పథకాలు పేదలకు చేరేలా కృషి చేయాలి
## ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి

**నిజామాబాద్ రూరల్: జనవరి, 9 (ప్రజా జ్యోతి)**

నగరంలోని కంటేశ్వర్ బైపాస్ వద్ద ఉన్న నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇందల్వాయి మండలం సిర్నాపల్లి గ్రామ సర్పంచ్ పోగుల అనిత సాయి కృష్ణతో పాటు వార్డు సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అలాగే డిచ్‌పల్లి మండలం యానంపల్లి గ్రామ సర్పంచ్ తోట భాస్కర్, వార్డు సభ్యులు కూడా ఎమ్మెల్యేను కలిసి అభినందనలు తెలిపారు. ఇందల్వాయి మండలం లోలం గ్రామ సర్పంచ్ రామకృష్ణ గౌడ్, ఉపసర్పంచ్ రవి, వార్డు సభ్యులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు అందజేయగా, వారిని ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి



మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో సర్పంచులు, వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పేదలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరిసాగులో పోషక లోపం..యూరియా మోతాదు మించి వినియోగం!

## రైతులకు అవగాహన లోపమే కారణమ?

**నిజామాబాద్ రూరల్: జనవరి, 9 (ప్రజా జ్యోతి)**

జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్‌లో వేల ఎకరాల్లో వరి సాగు జరుగుతోంది. ఈ సాగులో వేలాది మంది రైతులు పాల్గొంటుండగా, దిగుబడులు పెంచాలనే ఆశతో అధిక సంఖ్యలో రైతులు మోతాదుకు మించి యూరియా వినియోగిస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. దీనివల్ల నేల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, పంటలో పోషక అసమతుల్యత ఏర్పడుతోందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. వరిసాగులో నత్రజని (యూరియా) అవసరమైనప్పటికీ, దాని అధిక వినియోగం వల్ల మొక్కలు ఆకుపచ్చగా కనిపించినా గింజ నాణ్యత తగ్గడం, పడిపోవడం (లాడ్జింగ్), తెగుళ్ల ముప్పు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా పొటాషియం లోపం వల్ల పంట బలహీనమై దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. రైతులు ఎక్కువగా యూరియాపై ఆధారపడుతుండగా, రా పొటాషియం (ఎం.ఓ.పీ) లేదా ఆర్గానిక్ పొటాషియం వినియోగంపై తగిన అవగాహన లేకపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. పొటాషియం వాడకం ద్వారా మొక్కల బలం పెరిగి, నీటి ఒత్తిడిని తట్టుకునే శక్తి, గింజల నాణ్యత మెరుగుపడుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. అలాగే ఆర్గానిక్ పొటాషియం వాడకం వల్ల నేల సారత నిల్వ ఉండటంతో పాటు దీర్ఘకాలికంగా సాగు ఖర్చులు తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే రైతులకు సరైన మార్గనిర్దేశం చేయడంలో సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు, క్షత్ర స్థాయి ప్రదర్శనలు లేకపోవడం వల్ల రైతులు సంప్రదాయ పద్ధతులకే పరిమితమవుతున్నారని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు చొరవ తీసుకుని, వరి సాగు విస్తీర్ణం, రైతుల సంఖ్య ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించాలని రైతులు కోరుతున్నారు. యూరియాతో పాటు ఫాస్ఫరస్, పొటాషియం, ఆర్గానిక్ ఎరువుల సమన్వయ వినియోగమే నిలకడైన సాగుకు మార్గమని నిపుణులు సూచిస్తున్నారు.

# చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

## ఇందల్వాయి ఎస్సై సందీప్

**ఇందల్వాయి, జనవరి 9,( ప్రజా జ్యోతి న్యూస్):**

గ్రామాల్లో యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఇందల్వావాయి ఎస్సై సందీప్ సూచించారు. సి పి సాయి చైతన్య ఆదేశాల మేరకు ఇందల్వాయి గ్రామంలో పోలీసు కళాజాత కార్యక్రమాన్ని ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాబృందం వారిచే గంజాయి. ఆన్లైన్ మోసాలు. బెట్టింగ్. పలు అంశాలపై ప్రజలకు అర్థమయ్యే విధంగా ఆటపాటల రూపంలో వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత ఆన్లైన్ మోసాలకు బలై ఆత్మహత్యలకు పాల్పడుతూన్నారని అన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామాల్లో దొంగతనాల నివారణకు గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. మూఢనమ్మకాల పట్ల ప్రజలు దూరంగా ఉండాలని అన్నారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని . వాహనాలు నడిపించే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనం నడపాలాని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లోకానికి గంగమని, గంగారాం, ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,విడిసి అధ్యక్షులు మహేందర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




## ఫ్రైడే డ్రై డే





**భిక్కనూరు, జనవరి 9( ప్రజా జ్యోతి)**

భిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి దివ్య ఆదేశాలతో మండలంలోని ఏడు ఉప కేంద్రాలలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యభిచార గృహాలపై సి సి ఎస్ టీం మెరుపు దాడి





**నిజామాబాదు రూరల్: జనవరి, 9 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు సి సి ఎస్ ఏసీపీ ఇన్‌చార్జ్ మస్తాన్ వాలి నేతృత్వంలో ప్రత్యేక బృందం నేడు రూరల్ పోలీస్ స్టేషన్ మరియు టౌన్--6 పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యభిచార గృహాలపై మెరుపు దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో 4 విటులు, 5 విటురాళ్లను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. వారి వద్ద నుంచి 8 మొబైల్ ఫోన్లు మరియు రూ. 27,290 నగదును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన నిందితులు మరియు వస్తువులను సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ కార్యక్రమాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు ఇలాంటి నేరాలపై సమాచారం అందించాలని పోలీసులు కోరారు

## సర్పంచ్ అధ్యక్షతన నూతన పాలకవర్గం సమావేశం.

రెంజల్, జనవరి 09(ప్రజాజ్యోతి ):

రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున సర్పంచ్ అధ్యక్షతన గ్రామపంచాయతీ ఆవరణలో నూతన పాలకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుహాసిని నితిన్ మాట్లాడుతూ సర్పంచ్ గా ఎన్నికైన తర్వాత నూతన పాలకవర్గంతో మొదటగా సమావేశం నిర్వహించడం జరిగిందని ఇందులో భాగంగానే గ్రామంలో గల సమస్యలు వాటి పరిష్కారానికి ముఖ్యమైన అంశాలను చర్చించుకోవడం జరిగిందని తెలియజేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శితో గ్రామపంచాయతీ యొక్క లావాదేవిల గురించి కార్యదర్శి కి అడిగి తెలుసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ, ఉపసర్పంచ్ ఏకార్ పాషా, వార్డ్ మెంబర్స్ నితిన్,విజయలక్ష్మ, లక్ష్మ, రాజు, సబిత్, సహీద్, అశోక్, గంగాధర్,ఆసియా బేగం,సాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి.





## ప్రభుత్వ సలహాదారు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.

**బోధన్ జనవరి 09 (ప్రజాజ్యోతి).**

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని వసతులు, నిష్ణాతులైన వైద్యులను అందుబాటులోకి తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు.

శుక్రవారం బోధన్ పట్టణంలోని 32వ వార్డు పరిధిలో పాత చావిడి భవనాన్ని ఆధునీకరించి ఏర్పాటు చేసిన నూతన బస్తీ దవాఖానాను సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ప్రారంభించారు. అనంతరం దవాఖానాలోని వివిధ విభాగాలను పరిశీలించి, అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు స్థానికంగానే ఉచిత వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రంలో అన్ని రకాల వైద్య పరీక్షలు, ఆరోగ్య సేవలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. ప్రజలు, ముఖ్యంగా మహిళలు తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్త వహిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అందుతున్న ఉచిత వైద్య సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అనవసరంగా డబ్బులు ఖర్చు చేయవద్దని హితవు పలికారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, బస్తీ దవాఖానాల ద్వారా ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను ప్రజలు నమ్మకంతో వినియోగించుకోవాలని కోరారు.

**సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ కోసం స్థల పరిశీలన.**

ఇదే సందర్భంగా ప్రభుత్వం నూతనంగా నిర్మించదల్చిన సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహాల సముదాయం కోసం బోధన్ పట్టణ శివారులోని బెల్లాల్ ప్రాంతంలో ఎంపిక చేసిన స్థలాన్ని సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ల నిర్మాణానికి ఈ స్థలం అనువుగా ఉందని, త్వరలోనే పనులు ప్రారంభించి నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ గడుగు గంగాధర్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, బోధన్ తహసిల్దార్ విట్టల్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బాల్కొండనియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జనవరి 9**

నిజామాబాద్ భీంగల్ మండలంలోతెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశానుసారం మరియు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇన్చార్జివర్యులు సయ్యద్ కాలేక్ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వీపుల్ గౌడ్ సూచనల మేరకునేడు బాల్కొండ నియోజకవర్గం లోని భీంగల్ మండల కేంద్రంలో....యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆరెపల్లి నాగేంద్ర బాబు మరియు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సేపూర్ చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై, అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పై అహంకారపూరితంగా అవమానకరంగా మాట్లాడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించబడిందిఈ సందర్భంగా కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారుదేశ ప్రజాస్వామ్యానికి మార్గదర్శకులైన రాహుల్ గాంధీ పై, అలాగే ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి పదవి చేపట్టిన రేవంత్ రెడ్డి పై ఇలాంటి అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం బీఆర్ఎస్ నాయకులకు తగదని యూత్ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారుయూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను పక్కన పెట్టి వ్యక్తిగత విమర్శలతో రాజకీయాలు చేయడం కేటీఆర్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పనిచేస్తుంటే, బీఆర్ఎస్ నాయకులు నిరాధార ఆరోపణలు, అహంకార వ్యాఖ్యలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారుఇలాంటి వ్యాఖ్యలకు వెంటనే కేటీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో గౌరవం, బాధ్యతతో




మాట్లాడాల్సిన అవసరం ప్రతి రాజకీయ నాయకుడిపై ఉందని, లేదంటే ప్రజా ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భీంగల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్ధం అవినాష్, భీంగల్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ యువజన కాంగ్రెస్ నాయకులు సుంకరి సురేష్, ప్రసాద్, సాయిలు, సాయి, శ్రీను,సంకీర్త్, ధనుష్,సురేష్ నాయక్, నవీద్ మరియు తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కిడ్స్ పార్క్ స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**నిజామాబాద్ రూరల్: జనవరి, 9 (ప్రజాజ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలోని కిడ్స్ పార్క్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయగా, ప్రతిభ కనబరిచిన పిల్లలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులచే గాలిపటాలను ఎగరవేసి ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు. ఉదయం నుంచే పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగులతో ముస్తాబు చేసి, భోగి మంటల వద్ద పిల్లలు ఆటలు, పాటలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ తెలుగు పండుగల్లో సంక్రాంతికి విశేష ప్రాధాన్యత ఉందని తెలిపారు. ఈ పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులంతా కలిసి పిండి వంటకాలు చేసుకొని ఆనందంగా గడుపుతారని, ప్రకృతికి కృతజ్ఞతలు తెలియజేయడం, కుటుంబ బంధాలను బలోపేతం చేసుకోవడం, చెడును విడిచి మంచిని ఆహ్వానించడం, కొత్త ఉత్సాహంతో జీవించడం, దానధర్మాలు చేయడం, సంప్రదాయాలను పాటించడమే సంక్రాంతి సారమని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ సయ్యద్ ఆసిఫ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నెట్ బాల్ క్రీడా విభాగంలో రాష్ట్రస్థాయికి కొనసముందర్ విద్యార్థిని ఎంపిక

**కమ్మర్ పల్లి జనవరి 9 ప్రజా జ్యోతి**

.కమ్మర్‌పల్లి మండలం కొనసముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న డి.నికిత (14) నెట్‌బాల్ క్రీడా విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికై ప్రతిభను చాటింది. తిరుమన్పల్లి పాఠశాలలో ఇటీవల నిర్వహించిన నెట్‌బాల్ క్రీడా టోర్నమెంట్ సెలక్షన్లలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన నికిత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.రమేష్ గౌడ్ తెలిపారు. ఈ నెల జనవరి 16, 17, 18 తేదీల్లో ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో ఆమె పాల్గొననుంది.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. మధుపాల్,గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మెల్ల గంగాధర్,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు విద్యార్థిని నికితను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభను ప్రదర్శించి పాఠశాలకు,గ్రామానికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.



## స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**రెంజల్, జనవరి, 9 (ప్రజాజ్యోతి):**

రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల లో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయగా, ప్రతిభ కనబరిచిన పిల్లలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులచే గాలిపటాలను ఎగరవేసి ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు. ఉదయం నుంచే పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగులతో ముస్తాబు చేసి, భోగి మంటల వద్ద పిల్లలు ఆటలు, పాటలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి మాట్లాడుతూ తెలుగు పండుగల్లో సంక్రాంతికి విశేష ప్రాధాన్యత ఉందని తెలిపారు. ఈ పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులంతా కలిసి పిండి వంటకాలు చేసుకొని ఆనందంగా గడుపుతారని, ప్రకృతికి కృతజ్ఞతలు తెలియజేయడం, కుటుంబ బంధాలను బలోపేతం చేసుకోవడం, చెడును విడిచి మంచిని ఆహ్వానించడం, కొత్త ఉత్సాహంతో జీవించడం, దానధర్మాలు చేయడం, సంప్రదాయాలను పాటించడమే సంక్రాంతి సారమని విద్యార్థులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

